

ఫిబ్రవరి 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక. గత ఎనిమిది నెలలలో కూటమి ప్రభుత్వ పనితీరు చూశారు. పట్టభద్రుల ప్రగతి కోసం మరోసారి మా ప్రభుత్వానికి ఓటు వేసి, మంచి పాలనకు మద్దతు తెలిపిన సందేశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

ఆలపాటి రాజేంద్రప్రసాద్
ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి

శనివారం 22.02.2025

INK OF TRUTH


# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 32 | సంచిక -341 | www.journalistfile.com | పేజీలు 8 | వెల : రూ.5.00

## వైసీపీ చేతిలోని
# రాజకీయ బ్రోకర్ ... కేఎస్ లక్ష్మణరావు

- ఆలపాటి లాంటి ప్రజాసేవకుడికి ... రాజకీయం బ్రోకరిజం చేసే లక్ష్మణరావుకు మధ్య నైతికతకు-అనైతికతకు జరుగుతున్న ఎన్నికలు
- ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి. సుబ్బరాయన్



పి. సుబ్బరాయన్, ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును రూపుదిద్దే కీలక సమరంగా మారాయి. ఇది ఒక సాధారణ ఎన్నిక కాదు, నిబద్ధతతో ప్రజాసేవ చేసేవారి విజయం కోసం జరిగే యుద్ధం. ఒకవైపు విద్యావేత్త, న్యాయవాది, ప్రజా నాయకుడిగా నిలిచిన ఆలపాటి రాజేంద్రప్రసాద్, మరోవైపు అధికారంలో ఉన్నప్పుడు పట్టభద్రుల సమస్యలపై నోరు మెదపని, వైసీపీకి కొలువుదీరిన కేఎస్ లక్ష్మణరావు. ఈ పోరు నైతికతకు-అనైతికతకు మధ్య జరుగుతున్నది. ప్రజాస్వామ్యానికి పునాది వేసే పట్టభద్రులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఇప్పుడు చరిత్రాత్మక తీర్పు ఇవ్వాల్సిన సమయం వచ్చింది. స్వార్థ రాజకీయాలకు బ్రేక్ వేయాలి, పట్టభద్రుల హక్కులను నిలబెట్టే అభ్యర్థిని గెలిపించాలి!

**విజయవాడ ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఫిబ్రవరి 27న జరగనున్న ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి, విద్యావేత్త, న్యాయవాది, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించడం చారిత్రాత్మక అవసరం అని ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి. సుబ్బరాయన్ పేర్కొన్నారు. ఈ ఎన్నికలు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మిక వర్గాలు, యువత భవిష్యత్తును ప్రభావితం చేసేలా మారనున్నాయని, నిబద్ధతతో ప్రజాసేవకు అంకితమైన కూటమి అభ్యర్థి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ ఎన్నికలు నైతికతకూ-అనైతికతకూ మధ్య పోటీగా మారాయని, ప్రజాసేవ పేరుతో రాజకీయ బ్రోకరిజం చేస్తున్న కేఎస్ లక్ష్మణరావును రాజకీయాల నుంచి సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందని సుబ్బరాయన్ స్పష్టం చేశారు.

కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు వ్యతిరేకంగా పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావును పట్టభద్రులకు, ఉద్యోగ ఉపాధ్యాయ లోకానికి చీడగా అభివర్ణించారు. గతంలో ఏ పార్టీఐతే ఉపాధ్యాయులను అతి ఘోరంగా అవమానించిందో, ఏ పార్టీ ఐతే ఉపాధ్యాయులను మద్యం దుకాణాలు, మరుగుదొడ్ల కాపాలదారులుగా చేసి...పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని అత్యంత హేయంగా అవమానించిందో ... నేడు కేఎస్ లక్ష్మణరావు అదే పార్టీతో చీకటి ఒప్పందంతో ఎన్నికల్లో పోటి చేస్తుండడం యావత్ ఉపాధ్యాయ లోకాన్ని తీవ్రంగా కలిచివేసుందని ఆవేదన వ్యక్తం చేశారు.

గత ఆరేళ్లలో ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు వైఖరిని సమీక్షిస్తే, ఆయన పూర్తిగా వైసీపీ మోచేతి నీళ్లు త్రాగే తొత్తుగా వ్యవహరించారని, పట్టభద్రులు ఉద్యోగుల హక్కులను పట్టించుకోలేదని సుబ్బరాయన్ మండిపడ్డారు. అమరావతిపై వైసీపీ నాయకులు విషం కక్కినప్పుడు నోరుమెదపలేదు. ఉద్యోగులకు జీతాలు సకాలంలో రాలేని పరిస్థితిని ప్రశ్నించలేదు. రివర్స్ పీఆర్సీ, అక్రమ బదిలీలు, డీఏ పెండింగ్ అంశాలపై చర్చించేందుకు కూడా ముందుకు రాలేదు. ఉపాధ్యాయుల సరెండర్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, పీఎఫ్ లోన్లు, మెచ్యూర్డ్ ఏపీజీఎల్ఐ ఫండ్స్ , ఉద్యోగుల పొదుపు ఖాతాల్లోని

2 లో

## ఆలపాటి గెలుపుతో
# యువతకు ఉజ్వల భవిష్యత్తు

- విజనరీ నాయకుడు చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి
- గత ఐదేళ్లలో అన్ని రంగాల్లో వెనుకబడ్డాం
- మళ్లీ పురోగతి సాధించాలంటే కూటమికి మద్దతు పలకాలి
- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్




**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు యువత, ఉద్యోగులకు సీఎం చంద్రబాబు నాయుడు ఎంత మేలు చేశారో గుర్తు చేసుకోవాలని, అదే జగన్ అధికారంలో ఉండగా ఉద్యోగాలు లేక నిరుద్యోగులు, వేధింపులతో ఉద్యోగులు ఎంత ఇబ్బందులకు గురయ్యారో విద్యావంతులు ఒక్కసారి ఆలోచించుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆలపాటి రాజాను గెలిపించాలని కోరుతూ బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థలు, వాసవి కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా

2 లో

# విద్యావేత్త ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపు తథ్యం

- గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి బలపరిచిన అభ్యర్థి, మాజీమంత్రి, విద్యావేత్త ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపు తథ్యమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థలకు చెందిన ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ....రాష్ట్ర భవిష్యత్తు గురించి ఉపాధ్యాయులు ఆలోచించాలని, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువతకు ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టారని, సీఎం చంద్రబాబు నాయుడు ఒక వైపు సంక్షేమ పథకాలు అందిస్తూనే రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని, ఇటువంటి ఎన్డీయే కూటమి ప్రభుత్వంకి మనమందరం అండగా నిలవాలంటే, ఎన్డీయే కూటమి బలపరచిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు ఉపాధ్యాయులు, పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు.

**మొహిద్దీన్ పాలెం దర్గా ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఆర్. అగ్రహారం మొహిద్దీన్ పాలెం నందు గల "హజ్రత్ సయ్యద్ షాహ్ మొహిద్దిన్ బాద్ షా ఔలియా రహ్మే" దర్గా ఉరుసు ఉత్సవాలకు ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవికి నిర్వాహకులు, ఫకీర్లు మేళా తాళాతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి బాబాకు చాదర్ సమర్పించగా దర్గా పెద్దలు దువా నిర్వహించి, ఆమెకు బాబా ఆశీస్సులు, ప్రసాదాలు అందజేసి, ఎమ్మెల్యే గళ్ళా మాధవిని సత్కరించారు.

**కరాటే అకాడమీ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి :**

2 లో

## ఉపాధ్యాయుల మద్దతుతో
# ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ఖాయం

శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ



**సత్తెనపల్లి (జర్నలిస్ట్ ఫైల్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల మద్దతు అత్యంత కీలకమని సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ అన్నారు. శుక్రవారం రాజుపాలెం మండలంలోని కేజీబీవీ స్కూల్, రాజుపాలెం జెడ్పీ హైస్కూల్, అనుపాలెం హైస్కూల్‌లలో ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను విజయం సాధింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు సుబ్బారెడ్డి, తాతా జయప్రకాశ్ నారాయణ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కన్నా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు సమాజాన్ని మార్గనిర్దేశం చేసే వ్యక్తులు కావడంతో వారి ఓటు అత్యంత విలువైందని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యావేత్తలు జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు తమ అఖండ మద్దతు ప్రకటించాలని కోరారు. ప్రభుత్వానికి, విద్యావేత్తలకు మధ్య వారధిగా నిలిచే పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రాతినిధ్యం మేలిమిది వ్యక్తుల చేతిలో ఉండాలని, ఆలపాటి రాజేంద్రప్రసాద్ అందుకు అర్హుడని పేర్కొన్నారు.

**ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు కూటమి కట్టుబడి ఉంది :** గత ఐదేళ్ల వైకాపా పాలనలో ఉపాధ్యాయ వర్గం ఎన్నో కష్టాలను ఎదుర్కొందని, వారి సమస్యలను పట్టించుకునే నాథుడే లేకపోయినట్లు మారిందని కన్నా అన్నారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే ఉపాధ్యాయుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిందని వివరించారు. ఉపాధ్యాయులకు జీతభత్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకున్నామని, పదోన్నతులు, బదిలీలు న్యాయంగా అమలు అయ్యేలా చర్యలు చేపట్టామని తెలిపారు.

కూటమి ప్రభుత్వం విద్యారంగంలో అమలు చేసిన సంస్కరణలను గుర్తుంచుకుని, వాటిని మరింత ముందుకు

2 లో

## పట్టభద్రుల భవిష్యత్తు కోసం
# 'ఆలపాటి' విజయం అవసరం



- బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్

**బాపట్ల ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను విజయం సాధింపజేయాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ కోరారు. శుక్రవారం బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, మహిళా కళాశాలలో మేనేజ్మెంట్, ఉపాధ్యాయులతో సమావేశమై ఎమ్మెల్సీ ఎన్నికల ప్రాధాన్యతను వివరించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గుర్తుంచుకుని ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, గత ఎనిమిది నెలల కూటమి పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి బాట పట్టిందని, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. పట్టభద్రుల సమస్యలు

2 లో



# ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మద్ధతుగా మంగళగిరి పట్టణంలో ప్రచారం

**మంగళగిరి( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపును ఖాయం చేయాలని టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు మంగళగిరి నియోజకవర్గంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళగిరి, తాడేపల్లి పట్టణాల్లో శుక్రవారం ప్రచారాన్ని ముమ్మరం చేసిన నేతలు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు పెద్ద ఎత్తున ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మద్దతు తెలిపేలా ప్రచారంలో పాల్గొన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోసం కూటమి అభ్యర్థిని గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు.

**బార్ అసోసియేషన్ హాలులో లాయర్లను కలిసిన కూటమి నాయకులు :** ఈనెల 27వ తేదీన జరిగే కృష్ణా గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను గెలిపించాలని గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం మంగళగిరి పట్టణంలోని బార్ అసోసియేషన్ హాలులో లాయర్స్‌ను కలిసి

2 లో

## 'పెద్దాయన ఆలపాటి'ని
# అత్యధిక మెజారిటీతో గెలిపించండి

- జనసేన కీలక నేతలు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గాదె వెంకటేశ్వరరావు



**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఈ నెల 27 న జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు పట్టభద్రులను కోరారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని నగరంపాలెం స్టాల్ గర్ల్స్ హై స్కూల్, సంపత్ నగర్ వైష్ణవి స్కూల్ వద్ద ఉపాధ్యాయులను కలిసి మద్దతు కోరారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పోటిచేయుచున్న మాజీ మంత్రి, ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించడం ద్వారా

2 లో

## ఆలపాటి గెలుపుతో యువతకు ఉజ్వల భవిష్యత్తు




(మొదటి పేజీ తరువాయి)

పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ పట్టభద్రులను కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో ఎనిమిది నెలల కాలంలో జరిగిన ప్రగతి గురించి వారికి వివరించారు. పారిశ్రామికంగా గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రం ఎంత వెనుబడింది.. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎలాంటి పురోగతి సాధించిందనే విషయాలను వారితో చర్చించారు. విద్యావేత్త, సీనియర్ రాజకీయ నాయకులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపు ద్వారా గుంటూరు జిల్లా యువత సత్తాను చాటి చెప్పాలని సూచించారు. రాష్ట్రం బాగుండాలంటే, యువతకు ఉన్నత ఉద్యోగావకాశాలు రావాలంటే ప్రణాళిక, విజన్ ఉండాలని, సీఎం చంద్రబాబు నాయుడు విజనరీ ఉన్న నాయకుడని చెప్పారు. 1996లో 2020 విజన్ ను ప్రకటించి హైదరాబాద్ లో హైటెక్ సిటీ నిర్మించారని, ఇప్పుడు యువత ఐదెంకల జీతాలు తీసుకుంటుందంటే సీఎం చంద్రబాబు ఘనతేనని స్పష్టం చేశారు. మళ్లీ స్వర్ణాంధ్ర 2047 విజన్ తో రాష్ట్రాన్ని ప్రపంచం మన వైపు చూసేలా తీర్చిదిద్దుతున్నారని, దీనికి విద్యావంతులు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి ఆలపాటి రాజాకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విన్నవించారు ఈ కార్యక్రమంలో ఆక్స్ఫర్డ్ స్కూల్ చైర్మన్ మరెడ్డి, గుంటూరు ఈస్ట్ అబ్జర్వర్ గంజాం రాఘవేంద్ర, కొనకళ్ళ సత్యం డిప్యూటీ మేయర్ సజీల, పద్మావతి వంగర ఏడుకొండలు, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల మద్దతుతో ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ఖాయం



(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్లే అవకాశం కల్పించేందుకు ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విద్యా విధానం మరింత బలోపేతం కావాలంటే పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో నిబద్ధతగల అభ్యర్థి ఉండాలన్నారు.

**ఉపాధ్యాయుల మద్దతుతో ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ఖాయం :** గత ఎన్నికల్లో ఉపాధ్యాయులు తమ విలువైన మద్దతుతో కూటమికి విజయాన్ని అందించారని, ఈసారి కూడా అదే తరహాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు గెలుపుని అందించాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు తాము కట్టుబడి ఉన్నామని, విద్యా వ్యవస్థలో మరిన్ని మార్పులు తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తుందని తెలిపారు.

ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యావేత్త ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపు తథ్యం



(మొదటి పేజీ తరువాయి)

ఫిబ్రవరి 16, 17 వ తారీకు నందు అద్దంకిలోని శ్రీ ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఆర్బి డీఎస్కే ఐ వారి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కరాటే పోటీలలో గుంటూరు పట్టణానికి చెందిన ఏఎస్ జూడో కరాటే ఫిట్నెస్ అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగరవేశారు. అలాగే ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు.

ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి గెలుపొందిన క్రీడాకారులు అందరికీ కూడా సర్టిఫికెట్, ట్రోఫీ, శాలువాలతో విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, అబ్దుల్ రహీం, చంద్రగిరి బాబు,మొవ్వా వేణు బాబు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ చేతిలోని రాజకీయ బ్రోకర్... కేఎస్ లక్ష్మణరావు



(మొదటి పేజీ తరువాయి)

సొమ్మును వైసీపీ ప్రభుత్వం దొంగతనంగా దారి మళ్లించినప్పుడు నోరు మెదపలేదు. విధిలేని పరిస్థితుల్లో ఆందోళనకు దిగిన ఉద్యోగ సంఘాల తరఫున గొంతుకనూ వినిపించలేదు.. ఉపాధ్యాయ బదిలీల కుంభకోణం, తిరుపతి లెటర్ల స్కామ్ వంటి వివాదాల్లోనూ లకు లెక్కలేదు.

కేఎస్ లక్ష్మణరావు తన స్వార్థ ప్రయోజనాల కోసం జగన్ పాలనకు అండగా నిలిచారని, ఆయనో రాజకీయ బ్రోకర్ మాత్రమే అని అన్నారు. అని ఆరోపించారు. వైసీపీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు బహిరంగ వేదికపై పీడీఎఫ్ ఎమ్మెల్సీ వెంకటేశ్వర్లను బహిరంగంగా తిడుతుంటే కూడా లక్ష్మణరావు కనీసం స్పందించలేదని, ఇంతకన్నా ఆయన వైసీపీ అనుకూలతకు మచ్చుతునక వేరేమిటని సుబ్బరాయన్ ప్రశ్నించారు.

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా, పారిశ్రామికంగా కుంగిపోయిందని, రాజధాని లేకుండా చేసారు, కొత్త రోడ్లు లేకపోయాయి, కొత్త పరిశ్రమలను రానివ్వలేదు. ఉన్న పరిశ్రమలను కూడా తరిమేశారని, యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని వివరించారు. ఇంతటి విధ్వంసకర పాలనపై లక్ష్మణరావు ఒక్కమాటైనా మాట్లాడారా? అని ప్రశ్నించిన సుబ్బరాయన్, ఆయన తన స్వార్థ ప్రయోజనాల కోసం వైసీపీకి అండగా ఉన్న వ్యక్తి అని విమర్శించారు.

వైసీపీ విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తున్నదని చెప్పారు. గత ఎన్నికల్లో విద్యావంతులు, మేధావులు కూటమి ప్రభుత్వాన్ని గెలిపించేందుకు ఎంతో కృషి చేశారు. ఇప్పుడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ అదే ధోరణి కొనసాగించాలని సుబ్బరాయన్ పిలుపునిచ్చారు. అన్ని ఉపాధ్యాయ సంఘాలు, ఎన్జీవో సంఘాలు, ఉద్యోగ సంఘాలు ఆలపాటికి మద్దతు ప్రకటించాయని, ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను ఘన విజయం సాధించేందుకు పట్టభద్రులు ఒక తీర్పునివ్వాలని కోరారు.

ఈ ఎన్నికలు పట్టభద్రుల భవిష్యత్తును నిర్ణయిస్తాయి. మంచి ప్రభుత్వం నిలబెట్టిన ప్రజా సేవకుడికి గెలుపు – రాజకీయ బ్రోకరేజ్‌కు ఓటమి అనే తీర్పుని పట్టభద్రులు ఇవ్వాలని ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి. సుబ్బరాయన్ పిలుపునిచ్చారు.

## 'పెద్దాయన ఆలపాటి'ని అత్యధిక మెజారిటీతో గెలిపించండి



(మొదటి పేజీ తరువాయి)

ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని హామీ ఇచ్చారు.

**టీచర్లు, నిరుద్యోగులకు మేలు :** తమ ఓటుతో ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపిస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటుందని నేతలు తెలిపారు. అలాగే, నిరుద్యోగ గ్రాడ్యుయేట్ల భవిష్యత్తుకు మెరుగైన మార్గం ఏర్పడుతుందని చెప్పారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు 1 అంకె వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నాయకులు పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు మద్దిరాల మ్యాని, జనసేన పార్టీ గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు చిట్టాల త్రినాధ్, కార్పొరేటర్ ఎర్రంశెట్టి పద్మావతి, నగర కమిటీ సభ్యులు కటకంశెట్టి విజయలక్ష్మి, వార్డు అధ్యక్షులు బాలకృష్ణ, తాడికొండ కిషోర్, దలవాయి కిషోర్, సంజీవ్, జెట్టిబాబు, కృష్ణ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మద్ధతుగా మంగళగిరి పట్టణంలో ప్రచారం



(మొదటి పేజీ తరువాయి)

ఓట్లు అభ్యర్థించారు. వారికి కూటమి ప్రభుత్వ కరపత్రాలు అందజేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ఆవశ్యకతను లాయర్లకు వివరించారు. ఈ సందర్భంగా పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎనిమిది నెలల కూటమిపాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలన్నారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని ఏ ఒక్కరంగం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. వైకాపా సమర్థ పాలనలో విద్యావ్యవస్థ దారుణంగా నష్టపోయిందన్నారు. వ్యవస్థలను గాడిలో పెట్టడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు. నిత్యం ప్రజా సంక్షేమానికి కృషి చేసే ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు దాదాపు ఖాయమని, మంగళగిరి నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీని మనమందరం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు జంపాల సీతారామయ్య, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కూరపాటి మురళిరాజు, నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు రాయపూడి కిరణ్, న్యాయవాదులు జవ్వాది విజయకుమార్, శ్రీభాష్యం రంగనాథ్, రెంటపల్లి రాజేష్, కట్టెపోగు కోటేశ్వరరావు, సూరబోయిన మురళి కృష్ణ, దొడ్డక బ్రహ్మానందరావు, చిలకా శ్రీధర్, వేమూరు రత్న, ప్రసాద్ శ్రీనివాసరావు, బేతపూడి నాయుడమ్మ, బిజెపి నాయకులు పడమట రాధాకృష్ణ (యోగా గురుజి), సోమశేఖర్ బాబు, టీడీపీ నాయకులు మర్రి ఏసుబాబు, కొత్త శ్రీను, కొల్లి వెంకట్రావు, తోట శ్రీనివాసరావు, బత్తుల నాగరాజు, పెదవడ్లపూడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**మంగళగిరి పట్టణంలో ఎన్నికల ప్రచారం :** కూటమి ప్రభుత్వం ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలను గౌరవిస్తూ పాలన సాగిస్తుందని టీడీపీ తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి ఆశాబాల అన్నారు. శుక్రవారం మంగళగిరి పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీకె బాయ్స్, గర్ల్స్ హైస్కూలు ఉపాధ్యాయులను కలిసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులతో సమావేశమై కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పనితీరు వ్యక్తిత్వం గురించి వారికి వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు అందజేస్తున్నారని ఆమె తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయులను ఎంతగానో గౌరవిస్తూ విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలను తీసుకువచ్చారని ఆమె కొనియాడారు. ప్రజల కోసం అన్నివేళలా అందుబాటులో ఉండే వ్యక్తి గెలుపుతో ఉపాధ్యాయ వర్గానికి మంచి జరుగుతుందని ఆశాబాల చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కొల్లి వేణు, వింజమూరి చంద్రశేఖర్,ఆకురాతి లక్ష్మణ్, వెనిగళ్ళ భద్రయ్య, కొల్లి శివాజీ, దామర్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

**తాడేపల్లి లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన టీడీపీ నాయకులు :** తాడేపల్లి టౌన్, ఫిబ్రవరి 21: ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి విజయం చేకూర్చాలని కోరుతూ తాడేపల్లి 2, 4వ వార్డుల్లో కరపత్రాల ను పంపిణీ చేసిన టీడీపీ నాయకులు మేకా శ్రీధర్ రెడ్డి,దొంతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, బుదాల రమేష్ , టీడీపీ నాయకులు కోగంటి వెంకటేశ్వరావు, సాంబి రెడ్డి,బుర్ర ముక్కు శ్రీనివాస్ శివ రాజేష్ రెడ్డి యర్రం శ్రీనివాసరావు ,రావెళ్ల శిరీష రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల భవిష్యత్తు కోసం 'ఆలపాటి' విజయం అవసరం





(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరించడానికి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను ఎమ్మెల్సీగా గెలిపించడం అవసరమని తెలిపారు. పారిశ్రామికంగా గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రం ఎంత వెనుబడింది.. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎలాంటి పురోగతి సాధించిందనే విషయాలను వారితో చర్చించారు. విద్యావేత్త, సీనియర్ రాజకీయ నాయకులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపు ద్వారా యువత సత్తాను చాటి చెప్పాలని సూచించారు. రాష్ట్రం బాగుండాలంటే, యువతకు ఉన్నత ఉద్యోగావకాశాలు రావాలంటే ప్రణాళిక, విజన్ ఉండాలని, సీఎం చంద్రబాబు నాయుడు విజనరీ ఉన్న నాయకుడని చెప్పారు. 1996లో 2020 విజన్ ను ప్రకటించి హైదరాబాద్ లో హైటెక్ సిటీ నిర్మించారని, ఇప్పుడు యువత ఐదెంకల జీతాలు తీసుకుంటుందంటే సీఎం చంద్రబాబు ఘనతేనని స్పష్టం చేశారు. మళ్లీ స్వర్ణాంధ్ర 2047 విజన్ తో రాష్ట్రాన్ని ప్రపంచం మన వైపు చూసేలా తీర్చిదిద్దుతున్నారని, దీనికి విద్యావంతులు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విన్నవించారు.

అనంతరం బాపట్ల మండలం జమ్ములపాలెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన తెన్నేటి కృష్ణప్రసాద్, కూటమి అభ్యర్థికి మద్దతుగా ఓటర్లను సమీపించారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ద్వారా పట్టభద్రులకు మెరుగైన భవిష్యత్తును అందించగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.





## సాయి సాధన చిండ్ ఫండ్ బాధితులకు హెూం మంత్రి కీలక హామీ



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** సాయి సాధన చిట్ ఫండ్ బాధితులకు హెూంమంత్రి అనిత కీలక హామీ ఇచ్చారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని ఆమె తెలిపారు. పల్నాడు జిల్లా నర్సరావు పేట లో సాయి సాధన చిట్ ఫండ్ కంపెనీ నిర్వాహకులు కొందరు వ్యక్తుల నుంచి డబ్బు తీసుకొని బోర్డు తిప్పేసిన విషయం తెలిసిందే. దీంతో ఆ చిట్ ఫండ్ లో డబ్బులు జమ చేసుకున్న బాధితులు లబోదిబోమంటున్నారు. తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని అర్జిస్తున్నారు.

## కేఆర్ఎంబీ ప్రత్యేక సమావేశం వాయిదా



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** కృష్ణానదీ యాజమాన్య బోర్డు నేడు ఏర్పాటు చేసిన సమావేశం ఫిబ్రవరి 24కు వాయిదా పడింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి ఇరు రాష్ట్రాలకు నీటి వాటాలు, ఇతర అంశాలపై చర్చించేందుకు కేఆర్ఎంబీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల ముఖ్య కార్యదర్శితో కృష్ణాబోర్డు ఛైర్మన్ అతుల్ జైన్ మధ్యాహ్నం సమావేశం కావాల్సి ఉంది. కానీ తనకు ముందుగానే నిర్ణయించిన ముఖ్యమైన కార్యక్రమాలు ఉన్నందువల్ల ఇవాళ్టి సమావేశానికి హాజరు కాలేకపోతున్నానని ఏపీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తెలిపారు. సమావేశాన్ని సోమవారానికి వాయిదా వేయాలని కోరారు. ఏపీ వినతిని పరగణనలోకి తీసుకున్న కేఆర్ఎంబీ సమావేశాన్ని సోమవారానికి వాయిదా వేసింది. హైదరాబాద్ జలసౌధలో ఫిబ్రవరి 24 సాయంత్రం మూడుగంటలకు సమావేశం జరగనుంది. ఈ విషయాన్ని బోర్డు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు అధికారికంగా తెలియజేసింది.

## కేఎల్‌యూలో సీఆర్‌పీపై శిక్షణ




**తాడేపల్లి (జర్నలిస్ట్ ఫైల్ ) :** కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ లో గుండె పోటుకు గురయిన వారికి అత్యవసర సమయంలో చేయవలసిన సిపిఆర్ ప్రథమ చికిత్స గురించి విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాన్ని స్మార్ట్ విలేజ్ రివల్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రి వైద్యుల భాగస్వామ్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వర్శిటీలోని సాక్ డైరెక్టర్ పి సాయి విజయ్ తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి వెయ్యి మంది విద్యార్థులు పాల్గొని సిపిఆర్ పైన అవగాహన పెంచుకున్నారు. ఎయిమ్స్ హాస్పిటల్ సిబ్బంది సి పి ఆర్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించే పద్ధతుల గురించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ ఆస్పత్రి వైద్యులుడాక్టర్ రాకేశ్ మాట్లాడుతూ సిపిఆర్ ప్రాణాలను రక్షిస్తుంది న్నారు. సిపిఆర్ పైన ప్రజల్లో అవగాహనను వ్యాప్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా వారు సిపిఆర్ యొక్క నినాదాన్ని చెప్తూ తీసుకొచ్చిన బొమ్మ ను చూపెడుతూ ఆకస్మిక గుండె సంబంధిత సమస్యలు మనకు వస్తే ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి, రాక ముందు వచ్చిన తర్వాత తీసుకో వలసిన జాగ్రత్తలు పైన అవగాహన కల్పించారు. సాక్ డైరెక్టర్, సాయి విజయ్ మాట్లాడుతూ సిపిఆర్ యొక్క ప్రాముఖ్యతను, ప్రాణాలను కాపాడే దాని సామర్థ్యాన్ని స్త్రీ పురుష, బేధం లేకుండా అందరూ దీనిని తెలుసుకొని ఆపదలో ఉన్న వారి ప్రాణాలను రక్షించే శిక్షణను తీసుకొని అత్యవసర పరిస్థితుల్లో గుండె పోటు వచ్చిన వ్యక్తులను కాపాడవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ ఇంచార్జి వైస్ చాన్సులర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, విద్యార్ధి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్,సాక్ డైరెక్టర్ పి సాయి విజయ్, ఎయిమ్స్ ఆస్పత్రి వైద్యుల బృంద సభ్యులు, సాక్ కో ఆర్డినేటర్ లు పి. వి. సత్యనారాయణ, శివ కృష్ణ, రాంబాబు, వికాస్, విద్యార్థుల బృందం పాల్గొన్నారు.

## ఉమ్మడి పీజీ పరీక్ష విధానం రద్దు చేయాలి

**తాడేపల్లి (జర్నలిస్ట్ ఫైల్ ) :** ఉమ్మడి పీజీ ప్రవేశాలకు నిర్వహిస్తున్న పీజీ సెట్ ను రద్దు చేసి యూనివర్సిటీలో స్వతంత్రంగా నిర్వహించేలా అవకాశం కల్పించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కే ప్రసన్నకుమార్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పీజీ సెట్ విద్యా విధానాన్ని 2021 నుండి ఉన్నత విద్యా మండలి నిర్వహిస్తున్న వల్ల రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో 40శాతం సీట్లు తగ్గాయని చెప్పారు. ఉమ్మడి పీజీ ప్రవేశ పరీక్ష విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళగిరి బైపాస్ లోని ఏపీ. ఎస్సీ .హెచ్. ఈ కార్యాలయం వద్ద రాష్ట్ర ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసనకార్యక్రమా చేపట్టారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ 2021 లో నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా పీజీ సెట్ ను రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి నిర్వహించటం జరిగిందన్నారు. దీని అమలుకు ముందు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలు స్వతంత్రంగా అడ్మిషన్ల ప్రక్రియను చేపట్టాలని చెప్పారు. ఉమ్మడి విధానం ప్రభావంగా రాష్ట్రంలో ఉన్న విద్యాలయాలలో దాదాపు 40 శాతం వరకు అడ్మిషన్లు తగ్గాయని అన్నారు. ద్రావిడ కృష్ణ తదితర విశ్వవిద్యాలయాలలో విద్యార్థులు చేరకపోవడంతో సంబంధిత డిపార్ట్మెంట్లను మెర్జ్ చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. యువ గళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ పీజీ ప్రవేశ పరీక్షను అధికారంలోకి రాగానే యూనివర్సిటీలలోనే నిర్వహించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్టు చెప్పారు

అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఉమ్మడి పీజీ సెట్ ను నోటిఫికేషన్ విడుదల చేయటానికి తప్పుపట్టారు ఏ యూనివర్సిటీ కి ఆ యూనివర్సిటీలో ఉమ్మడి పీజీ పరీక్షను నిర్వహించే విధంగా ఉన్నత విద్యా మండలి చర్యలు చేపట్టాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నాయకులు ఉన్నత విద్యా మండలి అధికారికి విన్నత పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓ పరమేష్ ,బి రవి ,అబ్దుల్లా, రంగప్ప బంగి శివ ,ప్రణత ,మాధవ్, తదితరులు పాల్గొన్నారు

## తుమ్మలపాలెంను సందర్శించిన సి.వై.డి.ఏ స్వచ్ఛంద సంస్థ



ప్రత్తిపాడు (జర్నలిస్ట్ ఫైల్): మండల పరిధిలోని తుమ్మలపాలెం పంచాయతీ నందు ఘన వ్యర్థ పదార్థాల నుండి చెత్తను వేరు చేసే విధానంను, తుమ్మలపాలెం లో అవలంభిస్తున్న పద్ధతులను పరిశీలించుటకు విశాఖపట్నం జిల్లా పెందుర్తి మరియు ఆనందపురం మండలాల పరిధిలో గల 20 గ్రామాల నుండి సి.వై.డి.ఎ అనే స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 40 మందితో కూడిన బృందం రావడం జరిగింది. ఈ బృందం తుమ్మలపాలెం గ్రామంలో ఇండ్ల వద్ద నుండి తడి,పొడి మరియు హాని కరమైన చెత్తను వేరు చేసి క్లాప్ మిత్రాలు తీసుకుంటున్న విధానంను పరిశీలించడం జరిగింది. గ్రామములో బహిరంగ ప్రదేశాలలో అవగాహన కొరకు ఏర్పాటు చేసిన బోర్డులను పరిశీలించిన అనంతరం ఎస్డబ్ల్యూ పిసి వద్ద నాడేప్ తొట్టిలలో మరియు వర్మీ తయారు చేయు విధానమును చూసి ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన వన్ డే ట్రైనింగ్ క్లాస్లో హాజరైనారు. డెమో రూపంలో అందరూ తడి పొడి మరియు హానికరమైన చెత్తను వేరు చేసి చూపించుట జరిగినది. ఈ కార్యక్రమములో మండల విస్తరణ అధికారి జి.రవి కుమార్,సి వై డి ఏ ఫీల్డ్ కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణ, డి.పి.ఆర్.సి నుండి అనురాధ, కరిముద్దిన్, జోసఫ్, నాగేశ్వరరావు, స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ డి. శ్రీనివాసరావు, ఐటిసి ఫినిష్ సొసైటీ కో ఆర్డినేటర్స్ సురేష్, శ్రీనివాసరావు,ఉమా మహేశ్వరి,పంచాయతీ కార్యదర్శి ఖాజా, సచివాలయం సిబ్బంది, క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.

## పెదకాకానిలో చికెన్ - కోడిగుడ్లు వినియోగంపై అవగాహన సదస్సు



అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : GBR హేచరీస్ మరియు పెదకాకానిలోని "S.L.C బ్రాయిలర్ చికెన్ ఫ్రెష్" షాపు వారి ఆధ్వర్యంలో పెదకాకాని సెంటర్లో చికెన్ – కోడిగుడ్లు వినియోగంపై గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఎటువంటి అపోహలు లేకుండా బిర్యానీ రైస్, చికెన్ కర్రీ భోజనాలు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది.

## విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో సమ్మె సైరన్.. 14 రోజుల డెడ్ లైన్..!



విశాఖపట్నం (జర్నలిస్ట్ ఫైల్) : విశాఖ స్టీల్ ప్లాంట్‌లో సమ్మె సైరన్ మోగింది. జీతాలు పెంచాలని కాంట్రాక్ట్ లేబర్ యూనియన్లు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే జీతాలు సరిపోవడం లేదని, వెంటనే పెంచకపోతే బతలేని పరిస్థితి ఉందని ప్లాంట్ యాజమాన్యానికి పలుమార్లు యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. పలు దఫాలు చర్చలు జరిపారు. కానీ జీతాల పెంపుపై ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడంతో సమ్మెకు దిగుతున్నట్లు ప్లాంట్ యజమాన్యానికి కార్మికులు తాజాగా నోటీసులు అందజేశారు. 14 రోజుల్లో సమస్యను పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కాగా విశాఖ స్టీల్ ప్లాంట్ నష్టాల్లో రన్ అవుతున్న విషయం తెలిసిందే. అయితే ప్లాంట్‌ను ఆదుకునేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. నష్టాల నుంచి బయటపడేందుకు రూ. 14 వేల కోట్లు సాయం ప్రకటించింది. దీంతో ప్లాంట్ యజమాన్యానికి ఉపశమనం కలిగింది. ఈ మేరకు ప్లాంట్‌లో నిర్విరామంగా స్టీల్ ఉత్పత్తి జరుగుతోంది. అయితే సడెన్‌గా కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ల షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. సమ్మె చేపట్టేందుకు సిద్ధమయ్యాయి. దీంతో కార్మికులు తీసుకున్న ఈ సమ్మె నిర్ణయం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చగా మారింది. మరి కార్మికులతో స్థానిక నాయకులు చర్చించి సమ్మె విరమణకు కృషి చేస్తారేమో చూడాలి.

# భారత భాగ్య విధాత డాక్టర్ అంబేద్కర్

- దేశ భవిష్యత్తును రాజ్యాంగంగా రూపొందించిన గొప్ప మేధావి
- రాజకీయ ఆర్థిక సామాజిక అభివృద్దే దేశాభివృద్ధి
- అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య గంటా చక్రపాణి వెల్లడి




ఏఎన్‌యూ(జర్నలిస్ట్ ఫైల్) : భారతదేశానికి దశా, దిశా చూపిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా కీర్తించబడుతున్నారని తద్వారా భారత భాగ్య విధాతగా ఆయనను నేటి సమాజం కొనియాడుతుందని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య గంటా చక్రపాణి అన్నారు.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ డాక్టర్ అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ విజన్ ఇంటర్ ప్లే ఆఫ్ సోషియో, పొలిటికల్, ఎకనామిక్ ఫ్యాక్టర్స్ ఇన్ ఇండియా అనే అంశంపై రెండు రోజుల యూజీసీ జాతీయ సదస్సు ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమానికి వర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం. సురేష్ కుమార్ అధ్యక్షకోపన్యాసం చేశారు.

కీలక ఉపన్యాసకులుగా పాల్గొన్న ఆచార్య గంటా చక్రపాణి మాట్లాడుతూ నేడు ప్రపంచ దేశాలన్నీ ఆర్థికంగా గాని, సామాజికంగా గాని, రాజకీయంగా గాని పతనావస్థకు చేరుకున్న సంఘటనలు మనం నిరంతరం చూస్తూనే ఉన్నామన్నారు. కానీ భారతదేశం అటువంటి సంక్షోభాలకు దూరంగా ఉందని గుర్తు చేశారు. దీనికి ప్రధాన కారణం ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే అన్నారు. రాజ్యాంగానికి ఎక్స్పైరీ డేట్ ఉండదని అందులో సవరణలు మాత్రమే ఉంటాయని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం అనేది ప్రోగ్రెసివ్ డెవలప్మెంట్ ప్రాజెక్టుగా ఆయన అభివర్ణించారు.

అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళుతున్న అంబేద్కర్ చైర్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. భారత దేశంలో అంబేద్కర్ ఐడియాలజిని ముందుకు తీసుకు వెళ్ళేందుకు భారత ప్రభుత్వం ఇటువంటి అధ్యయన కేంద్రాల ద్వారా అందరికీ అంబేద్కర్ ఆశయాలు తెలియచెప్తుందని వివరించారు.

అంబేద్కర్ రాసిన రాజ్యాంగ విలువలు మణిపూర్ ఘటనలు ఎన్ని జరిగిన న్యాయవ్యవస్థ దానిని అడ్డుకున్నట్లు గుర్తు చేశారు. భారతదేశంలో ఆయన చిన్నతనం నుంచి ఎదుర్కొన్న కుల వివక్ష, సామాజిక అన్యాయం, అసమానతలు, అంటరానితనం వంటివి క్షుణ్ణంగా అధ్యయనం చేసి భారత రాజ్యాంగానికి ఒక మార్గాన్ని చూపారని వివరించారు.

భారత రాజ్యాంగం అంటే పవిత్రంగా చూసుకునే స్వరూప స్వభావాల నిఘంటుగా వివరించారు. ప్రపంచంలో ఉన్న మూడు ప్రఖ్యాత సంస్థలు అంబేద్కర్ ను విజ్ఞాన భాండాగారంగా అభివర్ణించాయని గుర్తు చేశారు.

ఆయన అమెరికాలో ఉన్నప్పుడు నల్లజాతీయులు స్వేచ్ఛ కోసం చేసిన పోరాటాన్ని పూర్తిగా అధ్యయనం చేశాడన్నారు. అలాగే ఫ్రెంచ్ విప్లవం, బౌద్ధం నుంచి సేకరించిన సంఘటనల సమూహారంగా రాజ్యాంగాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు.

ఆయన చదువుకునే రోజుల్లోనే భారత దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థలను క్షుణ్ణంగా అధ్యయం చేసే విద్యను అభ్యసించి ఆ రోజుల్లోనే ప్రాబ్లం ఆఫ్ రూపీ అనే పుస్తకాన్ని రాసి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు మార్గం చూపారని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ న్యాయశాఖ మంత్రిగా పనిచేస్తున్న రోజుల్లో అనేక చట్టాలను తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఆయన ఒక సోషల్ ఇంజనీర్ గా గంటా చక్రపాణి పేర్కొన్నారు. గౌరవం లేని కులంలో పుట్టిన వ్యక్తి దేశానికి గౌరవం తెచ్చారని అన్నారు.

సామాజికంగా ప్రతి ఒక్కరు సమానత్వం కలిగి ఉండాలని ఆకాంక్షించి అందరికీ సమానత్వం చూపేలా ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ కు దక్కుతుందన్నారు. బౌద్ధం నుంచి ఆయన ఆకాంక్షించిన విధంగా ఇతర వ్యక్తులను సోదరభావంతో చూడాలని ప్రతి ఒక్కరు సమానత్వం పాటించాలని ఆదేశించారని దానినే రాజ్యాంగంలో రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. భారతదేశానికి రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అంబేద్కర్ చేసిన సేవలు దేశాన్ని ప్రపంచ దేశాల ముంగిట దేశ కీర్తిని ఇనుమడింపజేసేలా ఉన్నాయని వివరించారు . అయితే నేడు అంబేద్కర్ పై వస్తున్న అన్ని సామాజిక అంశాలను ప్రతి ఒక్కరు అధ్యయనం చేసి సామాజిక న్యాయాన్ని , ఆయన ఆశించిన సమానత్వాన్ని దేశంలో అమలు జరిగేలా నేటి యువత చొరవ చూపాల్సిన బాధ్యతను తీసుకోవాలని గంటా చక్రపాణి పిలుపునిచ్చారు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇంచార్జ్ వేసి ఆచార్య కే. గంగాధరరావు మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి అందించిన రాజ్యాంగం చాలా గొప్పది అన్నారు. ఆ రాజ్యాంగం ద్వారా భారతదేశ కీర్తి కొనియా డబడుతుందన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ప్రతి ఒక్కరు సమానత్వం సాధించినపుడే భారత రాజ్యాంగానికి విలువ ఉంటుందని అన్నారు.

గౌరవ అతిథిగా పాల్గొన్న రెక్టర్ ఆచార్య కె. రత్న షీలా మణి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి .సింహాచలం, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్, సెమినార్ డైరెక్టర్ ఆచార్య వై. అశోక్ కుమార్, సెమినార్ కోశాధికారి డాక్టర్ కే. అబ్రహం లింకన్, అంబేద్కర్ చైర్ పూర్వ విభాగాధిపతి ఆచార్య నాలాది శామ్యూల్, గాంధీ అధ్యయన కేంద్రం పూర్వ సంచాలకులు డాక్టర్ కే సోమశేఖర్, ఆర్ట్స్ కళాశాల పూర్వ ప్రిన్సిపల్ ఆచార్య చల్లపల్లి స్వరూప రాణి, నూటా అధ్యక్షుడు డాక్టర్ బట్టు నాగరాజు, అధ్యాపకులు పరిశోధకులు ఉద్యోగులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టభద్రులం ఆలపాటికే పట్టం కడదాం: చట్టాల త్రినాధ్



ప్రత్తిపాడు (జర్నలిస్ట్ ఫైల్):ఈనెల 27వ తేదీన జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జనసేన పార్టీ ప్రత్తిపాడు మండల అధ్యక్షులు మెరికనపల్లి సాంబశివరావు ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రత్తిపాడు గ్రామంలోని పలు ప్రైవేట్ స్కూళ్లలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి చట్టాల త్రినాథ్ కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఎన్డీఏ కూటమి అభ్యర్థి గా పోటీ చేయుచున్నారని,వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఎంతో అనుభవజ్ఞులని,బ్యాలెట్ పేపర్లో మొదటి సీరియల్ నెంబర్ ఆలపాటి రాజాదని,ఆ పేరుకి ఎదురుగా 1అనే అంకె వేసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మద్దతుగా నిలబడవలసిందిగా కోరారు. అలాగే పాఠశాలలో ఉన్న టీచర్లు అందరూ ఎంతో విజ్ఞులని, సమాజానికి ఏం కావాలో పూర్తిగా అవగాహన ఉన్న వ్యక్తులని, సమాజానికి మంచి పౌరులను అందించే టీచర్లు ఖచ్చితంగా రాజా కి మద్దతుగా నిలబడి మంచి నాయకుడైన ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని పెద్దల సభకు పంపాలని కోరారు. అలాగే భవిష్యత్తులో వారికి ఏ ఇబ్బంది వచ్చినా గాని అండగా నిలబడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గింజపల్లి శివరాంప్రసాద్,జనసేన మండల అధ్యక్షులు పత్తి భవన్నారాయణ, ఆముదాలపల్లి నరేంద్ర కుమార్, తెలుగుదేశం నాయకులు కుర్రి సుబ్బారెడ్డి, వెలివెల్లి వెంకట సుబ్బారావు,దక్కుమళ్ళ భాగ్యరావు, శ్రీకాంత్,జనసేన నాయకులు ఇక్కుర్తి శివ రామకృష్ణ, తారక బాబు, కోటికం వెంకటేశ్వరావు, శివ కృష్ణ, వాసు, సింగయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త టారిఫ్ తెచ్చిన విద్యుత్ నియంత్రణ మండలి



అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : విద్యుత్ వినియోగదారులకు శుభవార్త. వచ్చే ఏడాది కూడా విద్యుత్ ఛార్జీలు పెరిగే అవకాశం లేదు. ఒక్క పైసా విద్యుత్ ఛార్జీలు పెంచకుండా నియంత్రణ మండలి కొత్త టారిఫ్‌కు ఆమోదం తెలిపింది. తిరుపతి లో సమావేశమైన విద్యుత్ నియంత్రణ మండలి ఇంఛార్జి ఠాగూర్ రాంసింగ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మొత్తం 57544 కోట్లు అవసరమని నియంత్రణ మండలి తేల్చింది. విద్యుత్ విక్రయాల ద్వారా 44323 కోట్ల ఆదాయం అంచనా వేశారు. మిగిలిన లోటును చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. దీంతో ప్రజలపై ఎలాంటి భారం మోపకుండానే కొత్త టారిఫ్ ఏప్రిల్ నుంచి అమల్లోకి రానుంది. విద్యుత్ విక్రయాలు, ఆదాయం మధ్య 14 వేల కోట్లకుపైగా వ్యత్యాసం ఉంది. ఇందులో 2 వేల కోట్లు గత ఏడాది ప్రసార, పంపిణీకి భర్తీ చేశారు. మిగిలిన మొత్తం రాష్ట్ర ప్రభుత్వం నియంత్రణ మండలికి చెల్లిస్తుంది. రైతులకు ఉచిత విద్యుత్ సరఫరాకు రూ. 9700 కోట్లు, ఆక్వా రంగానికి రూ. 1300 కోట్ల రాయితీలు ప్రభుత్వం చెల్లించనుంది. విద్యుత్ లోడుకు మించి వినియోగించుకునే వారు 50 శాతం ఛార్జీలు చెల్లించి క్రమబద్దీకరించుకునే అవకాశం కల్పించారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీల మొత్తం రూ. 1600 కోట్లు నియంత్రణ మండలికి చెల్లిస్తారు. దీంతో కొత్త టారిఫ్ ఏప్రిల్ నుంచి అమల్లోకి రానుంది. వినియోగదారులపై ఎలాంటి భారీ మోపకుండానే కొత్త టారిఫ్ ప్రకటించడం హర్షణీయం.

బొగ్గును రోడ్డు, సముద్ర, రైలు మార్గాల ద్వారా కొనుగోలు చేసుకునేందుకు థర్మల్ కేంద్రాలకు స్వేచ్ఛను కల్పించారు. దీని ద్వారా నాణ్యమైన బొగ్గు కొనుగోలు చేసుకునే వెసులుబాటు లభిస్తుంది. దీని ద్వారా నాణ్యమైన విద్యుత్ తక్కువ ధరకు అందుబాటులోకి వస్తుంది.

## విజయవాడ సబ్ జైలు దగ్గర ఉద్రిక్తత

విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్) : విజయవాడ సబ్ జైలు వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. వ్యక్తి కిడ్నాప్ కేసులో వల్లభనేని వంశీకి రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. అయితే వల్లభనేని వంశీని పరామర్శించేందుకు వంశీ భార్య, పేర్ని నాని సబ్ జైలు వద్దకు వెళ్లారు. అయితే వాళ్లను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వైసీపీ నేతలు ఆందోళనకు దిగారు. జైలు సిబ్బంది తీరును తప్పుబట్టారు. ములాఖత్ కోసం వస్తే అడ్డుకుంటారా అంటూ జైలు సిబ్బంది తో వాగ్వాదానికి దిగారు. దీంతో అరగంట సేపు టెన్షన్ వాతావరణం నెలకొంది. చివరకు వంశీ భార్యను, పేర్ని నానిని ములాఖత్‌కు అనుమతించారు. అయితే జైలు ప్రాంగణం వద్దకు అనుమతి ఉన్న వాళ్ల మాత్రమే రావాలని సూచించారు. ఖైదీలను కలిసేందుకు ములాఖత్ తీసుకోవాలని, అలా కాదని నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జైలు సిబ్బంది హెచ్చరించారు. మరోవైపు వల్లభనేని వంశీ అరెస్ట్‌ను వైసీపీ నేతలు ఖండిస్తున్నారు.

వల్లభనేని వంశీపై ప్రభుత్వం కక్ష సాధింపులకు దిగిందని మండిపడుతున్నారు. తమ నాయకులపై ఎన్ని కేసులు పెట్టినా తాము అండగా ఉంటామని అంటున్నారు.

## అవగాహనతోనే దోమల నిర్మూలన సాధ్యం



- సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి

తెనాలి (జర్నలిస్ట్ ఫైల్ ): స్థానిక పద్మ సాలి పేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి మరియు సతీష్ పాల్ రాజ్ నర్సింగ్ కళాశాల విద్యార్థినిలకు ఫ్రైడే డ్రై డే పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ, శిక్షణ పొందుతున్న విద్యార్థినిలు ఈ ఫ్రైడే డ్రై డే కార్యక్రమం పై అవగాహన పెంపొందించుకొని ,ప్రజలలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని కోరారు .

దోమల పెరుగుదలకు కారణమైన నీటి ఆవాసాలను ప్రజల స్వచ్ఛందంగా తొలగించుకున్నప్పుడు దోమలు నీటిలో గుడ్డు పెట్టే అవకాశం ఉండదని తద్వారా దోమలు సంతతి తగ్గి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు అరికట్టడానికి అవకాశం కలుగుతుందని అందుకు ప్రజల అవగాహన మరియు వారి సహకారం ఎంతైనా అవసరమని తెలిపారు. నర్సింగ్ విద్యార్థినిలు మరియు ఆరోగ్య సిబ్బంది తమ దైనందిన కార్యక్రమంలో దోమల ద్వారా వ్యాపించే వివిధ రకాల వ్యాధులైన మలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా,మెదడువాపు,జికా వైరస్,బోదకాలు తదితర వ్యాధులు ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందకుండా ఉండాలంటే దోమల నియంత్రణ ఎంతైనా అవసరం అనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రజలలో ముఖ్యంగా ఇంటి లోపల ఉండే కూలర్లు, ఫ్రిజ్ లు, ఇంటి చుట్టుపక్కల ఉండే రుబ్బురోళ్ళు, టైర్లు ,వాడేసిన కొబ్బరి బోండాలు, పనికిరాని ప్లాస్టిక్ సామాన్లు, నిల్వనీరుఉన్న పూల కుండీలు,మూతలు లేని ఓవర్ హెడ్ ట్యాంకులు తదితరములలో ఉన్న నీటి నిల్వలు దోమ లార్వాలు పెరగడానికి ప్రధాన ఆవాసాలుగా పనిచేస్తాయని అట్టి వాటిల్లో నీరు నిల్వ లేకుండా చూసుకొనవలెనని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారులు అందె బాలచంద్రమౌళి , వంగల పున్నారెడ్డి,శ్రీకంఠ ఉమాకాంత్ ఆరోగ్య పర్యవేక్షకులు దీపాల శ్రీనివాసరావు,చింతల ప్రసన్నపుష్పలత , హెల్త్ అసిస్టెంట్ షేక్ రషీద్, సయ్యద్ కరిముల్లా, సంకాశరత్ బాబు,పద్మసాలిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆశా కార్యకర్తలు సతీష్‌పాల్ రాజ్ నర్సింగ్ కళాశాల ట్రైనింగ్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## 630 కిలోల గంజాయి పట్టివేత.. 9 మంది అరెస్ట్

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్): గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నం చేస్తున్నా.. అక్రమార్కులు అడ్డదారుల్లో భారీగా తరలించేస్తున్నారు. విచ్చలవిడిగా గంజాయి విక్రయించి లక్షల రూపాయలు దండుకుంటున్నారు. పోలీసుల కప్పి ఏపీ నుంచి ఇతర రాష్ట్రాలకు యధేచ్ఛగా తరలిస్తున్నారు. ఏ రాష్ట్రంలో గంజాయి దొరికినా రాష్ట్ర ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. దీంతో నిఘాను పటిష్ఠం చేశారు. ఎక్కడికక్కడ గంజాయి తరలింపును కట్టడి చేస్తున్నారు. తాజాగా అనకాపల్లి జిల్లా పాయకరావు పేటలో పోలీసులు తనిఖీలు చేశారు. వాహనంలో తరలిస్తున్న 630 కిలోల గంజాయిని పట్టుకున్నారు. 9 మందిని అరెస్ట్ చేశారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 30 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. గంజాయి తరలింపు చట్ట రీత్యా నేరమని చెప్పారు. ఎవరూ కూడా చట్ట విరుద్ధమైన పనులు చేయొద్దన్నారు. డ్రగ్స్, గంజాయి అమ్మినా, తరలించినా కఠిన చర్యలు తప్పవు.

# కుటుంబానికి రూ.25 లక్షలు.. పేదలకు ఆరోగ్య బీమా



అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : ఏపీలోని పేదలు అందరికీ ఉచిత ఆరోగ్యబీమా కల్పించేందుకు సర్కారు కసరత్తు చేస్తోంది. ఎన్టీఆర్ వైద్యసేవ స్థానంలోఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ. 25 లక్షల విలువ్కెన వైద్యసేవలు అందించేందుకు సిద్ధమవుతోంది. అది కూడా ఆస్పత్రిలో చేరిన ఆరుగంటల్లోనే చికిత్సకు అనుమతి లభించనుంది. బీమా నగదు చెల్లింపులు కూడా వేగంగా పూర్తికానున్నాయి. గతేడాది జూన్లో కూటమి ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ప్రజలకు మెరుగ్కెన ప్రభుత్వ వైద్యసేవలు, వైద్య, ఆరోగ్య శాఖ పర్యవేక్షణ, పరిపాలనను పటిష్టం చేయాలనే ఆయన ఆలోచనలకు అనుగుణంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ 30 అంశాలతో కూడిన అజెండాను రూపొందించారు. వీటిని నిరంతరం పర్యవేక్షిస్తూ, పనితీరు, ఫలితాలను సమీక్ష జరపాలని ఆయన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబును ఆదేశించారు. అందులో భాగంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం, హైబ్రిడ్ విధానంలో రూ. 25 లక్షల బీమాను డాక్టర్‌ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ ద్వారా త్వరలో ప్రవేశపెట్టనున్నారు. అదేవిధంగా పీపీపీ విధానంలో 10 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్వహణను చేపట్టనున్నారు. ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు ఈ అజెండాలో ఇంకా పలు అంశాలను పొందుపరిచారు. ఆరోగ్య రంగానికి సంబంధించి స్వర్ణాంధ్ర-2047 విజన్ పత్రంలోని లక్ష్యాల్ని ప్రజలకు తెలిపి లక్ష్య సాధన ప్రజలను భాగస్వాములుగా చేస్తారు. వాట్సాప్ ద్వారా ప్రజలకు అందించే వైద్య సేవలను గుర్తించి చర్యలను చేపడతారు. త్వరితగతిన నిర్ణయాలను తీసుకునేందుకు అవసరమ్కెన వికేంద్రీకరణ జరగనుంది. వైద్య సేవల్లో కృత్రిమ మేథ పూర్తి వినియోగ అవకాశాల్ని గుర్తింపు, డిజిటల్ వైద్య సేవల్ని విస్తృతం చేస్తారు. వ్కెద్యులు, ఇతర సిబ్బంది ఖాళీలను భర్తీ చేయడం, వివిధ పథకాల కింద కేంద్ర ప్రభుత్వ సాయాన్ని రాబట్టడం, వివిధ విభాగాధిపతులు, వైద్యులు, అధికారుల పనితీరును నిస్పక్షపాత ఫలితాల ప్రాతిపదికన మదింపు చేస్తారు. వివిధ స్థాయిల్లో జవాబుదారీతనం కోసం పటిష్ట చర్యలు, పర్యవేక్షణ చేపట్టనున్నారు. వైద్య ఆరోగ్య రంగంలో అవినీతిని రూపుమాపి, విభాగాధిపతులు, వివిధ పథకాల నోడల్ అధికారులు పథకాల అమలు, పనితీరుపై నెలవారీ నివేదికల్ని అందించాల్సి ఉంటుంది. ప్రజల్లో శుభ్రత, ఆరోగ్య అలవాట్లను పెంచడానికి కార్యాచరణ రూపొందిస్తారు. రాష్ట్రం, దేశ విదేశాల్లో ఆరోగ్య సేవల తీరును మదింపు చేసి సేవల నాణ్యతను పెంచడానికి మంత్రిత్వ శాఖకు సలహాలిచ్చేందుకు వైద్య, ఆరోగ్య రంగ నిష్ణాతులతో సలహా, సంప్రదింపుల కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఈ అజెండాలోని అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కూడా నెల వారీ సమీక్షలు నిర్వహించనున్నారు. తద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని మంత్రి వెల్లడించారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## శ్రీశైలం బ్రహ్మోత్సవాల్లో హంస వాహన సేవ వైభవం



శ్రీశైలం ( జర్నలిస్ట్ ఫైల్ ) : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ స్వామి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు సాగనున్న ఈ ఉత్సవాల్లో మూడవ రోజు, యాగశాలలో శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, లోకకల్యాణం కోసం జపాలు, పారాయణాలు నిర్వహించారు. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షరీ పారాయణం, నిత్యహవనాలు, రుద్రహోమం, చండీహోమం తదితర ఆగమ శాస్త్రోక్త కార్యక్రమాలు నిర్వహించారు.

సాయంకాలం ప్రదోషకాల పూజలు, జపానుష్ఠానాలు, రుద్రపారాయణం, హోమాలు వైభవంగా జరిగాయి. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లు హంసవాహనంపై వెలిసారు. అక్కమహాదేవి అలంకార మండపంలో ఉత్సవమూర్తులను హంస వాహనంపై ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత శ్రీశైలక్షేత్ర ప్రధాన వీధుల్లో గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన ఊరేగింపు కళారూపాలతో అద్భుతంగా సాగింది. నాదస్వర ధ్వనులు, కోలాటం, చెక్కభజన, రాజభటుల వేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంబయ్ డోల్ థేష్, వీరభద్ర డోలు కునిత, కాళికా నృత్యం, నందికోలు సేవ, బీరప్ప డోలు, గొరవ నృత్యం, పిల్లనగ్రోవి, గిరిజన చెంచు నృత్యం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## గ్రూప్-2 అభ్యర్థుల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా? : వైఎస్ షర్మిల




అమరావతి(జర్నలిస్ట్ ఫైల్): ఏపీలో గ్రూప్-2 మెయిన్స్ ఎగ్జామ్స్ పోస్ట్ పోన్ చేయాలంటూ అభ్యర్థులు హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ స్టడీ సెంటర్ వద్ద ఆందోళనకు దిగారు. ఈ ఘటన పై తాజాగా ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల స్పందించారు. ఈ క్రమంలో ఆమె మాట్లాడుతూ.. అర్హత సాధించిన 92,250 మంది అభ్యర్థుల తరపున కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. 2023 డిసెంబర్ 11న ఇచ్చిన నోటిఫికేషన్ రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. తప్పులను సరిదిద్దకుంటే నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. న్యాయపరమైన ఇబ్బందులతో నోటిఫికేషన్ రద్దయ్యే పరిస్థితులు ఉంటాయని చెబుతున్నారు. రోస్టర్ విధానంలో తప్పులతో ఝార్ఖండ్‌లో నోటిఫికేషన్ రద్దయ్యి ఉద్యోగాలు పోయిన పరిస్థితులు ఇక్కడ కూడా ఎదురవుతాయని భయపడుతున్నారని వైఎస్ షర్మిల తెలిపారు. తప్పులు సరిదిద్దాలని అభ్యర్థులు కోరుతుంటే.. మరోవైపు అడ్వకేట్ జనరల్ సైతం కోర్టులో తప్పులు ఉన్నాయని ఒప్పుకుంటే, హడావిడిగా ఈ నెల 23న పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఏంటని కూటమి ప్రభుత్వాన్ని వైఎస్ షర్మిల ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లపై అభ్యర్థులు ఆందోళనలు చేస్తుంటే వారి విజ్ఞప్తి పట్టించుకోరా అని నిలదీశారు. రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్దే అంశంపై, మెయిన్స్ పరీక్షల నిర్వహణపై కూటమి ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో ఉన్న మెయిన్స్ అభ్యర్థులను పిలిచి చర్చించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ముఖ్యమంత్రి చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం వైఎస్ షర్మిల ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.


## శ్రీవారి ఆలయ లీకేజి నివారణకు మరమ్మతులు



తిరుమల (జర్నలిస్ట్ ఫైల్) : ఎట్టకేలకు తిరుమల శ్రీవారి ఆలయంలో లీకేజీలకు అడ్డుకట్ట వేసేందుకు పూనుకున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలో లీకేజీల నివారణ కోసం టీటీడీ పనులు మొదలు పెట్టింది. ఆలయ ప్రాకారంలోని పలు మండపాలు, ఉప ఆలయాలు, లడ్డూలు, అన్నప్రసాదాలు తయారు చేసే పోటులు నిర్మాణం జరిగి వేల సంవత్సరాలు కావడంతో వాటి పైకప్పులో చాలా ప్రాంతాల్లో పగుళ్లు ఏర్పడ్డాయి. వర్షం కురిసినప్పుడు నీరు లోనికి ప్రవేశిస్తుంది. ప్రధానంగా పోటులో వర్షపు నీరు లీకేజీ వల్ల ప్రసాదాల తయారీలో ఏర్పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా ఈ క్రమంలో గత ఏడాది నవంబర్ 18వ తేదీన జరిగిన టీటీడీ బోర్డు సమావేశంలో ఈ సమస్య పై చర్చించి చైర్మన్ బీఆర్ నాయుడు తీర్మానం చేశారు. లీకేజీల నివారణ అంశంలో అనుభవం కలిగిన టీవీఎస్ సంస్థతో ఎంవోయూ కుదుర్చుకున్నారు. ఈ పనులన్నీ ఉచిత సర్వీస్ కింద చేసేందుకు ఆ సంస్థ అంగీకారం తెలిపింది. ఇందులో భాగంగా ఆ సంస్థకు చెందిన సిబ్బంది లీకేజీ నివారణ పనులు ప్రారంభించారు. ప్రస్తుతం పగుళ్లను గుర్తించి పూడ్చడంతో పాటు పెయింటింగ్ వేస్తున్నారు.

# వైసీపీ దుష్ప్రచారాల్ని ప్రజలు గమనిస్తున్నారు

- ఓటమిని తట్టుకోలేకే కూటమి ప్రభుత్వంపై వైసిపి అసత్య ప్రచారాలు
- జగన్ దివాళాకోరు రాజకీయాలకు ఈసారి శాశ్వత సమాధే
- 'ఎక్స్' లో జగన్‌పై విరుచుకుపడిన వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) : మీ నైజం తెలిసాక ఒకసారి నమ్మి మోసపోయిన ప్రజలు మళ్లీ మళ్లీ నమ్ముతారని భ్రమపడొద్దని, ఈసారి వారిచ్చే తీర్పు ద్వారా మీ దివాళాకోరు రాజకీయలకు శాశ్వత సమాధిని కట్టడం తథ్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డికి హితవు పలికారు. ఈమేరకు మంత్రి సామాజిక మాధ్యమం ఎక్స్ లో శుక్రవారంనాడు ట్వీట్ చేశారు.

అబద్ధాలను జగన్ ఆలంబనగా చేసుకుని అధికారంలోకొచ్చి "హీరో" అనిపించుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఐదేళ్ళ పాలనలో జగన్ కేవలం అరాచకాలకు, అసత్య ప్రచారాలకు పాల్పడి "నీరో" లా వ్యవరించారని మంత్రి దుయ్యబట్టారు. మీ వ్యవహారం నచ్చక ప్రజలు మిమ్మల్ని దారుణంగా తిరస్కరించి "జీరో" చేశారని గుర్తు చేశారు. అయినా సరే ఆత్మ విమర్శ చేసుకోకుండా 'అప్పుడప్పుడు' ఏపీ కి వచ్చి, మళ్లీ అవే అబద్ధాలు, అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మంచి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ఫేక్ న్యూస్ తో అప్రతిష్ఠ తేబోయి ఆయనే అభాసుపాలవుతున్నారని మంత్రి విమర్శించారు. . ఈ సారి ప్రజలిచ్చే తీర్పు జగన్ దివాళాకోరు రాజకీయాలకు శాశ్వత సమాధి కట్టడం తథ్యమని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేని వైసిపి నాయకత్వం కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫేక్ న్యూస్ లతో అసత్య ప్రచారానికి పాల్పడుతున్న విషయాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని మంత్రి తెలిపారు. ఇందుకోసం చిన్నపిల్లలను సైతం ఉపయోగించుకుని వారిని బలిపశువులు చేస్తున్నారన్నారు.

అదే విధంగా 108 అంబులెన్స్ ల పనితీరుపై సైతం వైసీసీ నాయకత్వం విషం చిమ్ముతోందంటూ ఇటీవల కుప్పం నియోజకవర్గంలో జరిగిన ఒక ఘటనను మంత్రి సత్యకుమార్ ఉదహరించారు. ఆధారాలతో సహా మంత్రి బయటపెట్టారు.

కుప్పం నియోజకవర్గంలో మురుగేష్ అనే పెయింటర్ తాడు తెగి కిందపడి మరణించినట్లు వైసిపి నాయకత్వం ఒక ఫేక్ న్యూస్ ను ప్రచారం చేసిందని, అయితే పోలీసు శాఖ దానిని ఖండించిందని మంత్రి వివరించారు. మధ్యాహ్నం 4.10 గంటలకు మురుగేష్ పెయింట్ చేస్తున్న సమయంలో తాడు తెగి కిందపడి గాయపడ్డాడని, 4.17 గంటలకు అంబులెన్స్ కు కాల్ వెళ్లిందని, 4.23 గంటలకు అంబులెన్స్ వచ్చిందని చెప్పారు. అయితే దురదృష్టవశాత్తూ తలకు బలమైన గాయాలు తగిలిన మురుగేష్ అప్పటికే మరణించాడన్నారు. ఈ విషయం అతడి బంధువులకు తెలియజేసినప్పటికీ వారి కోరిక మేరకు అతడిని ఆ ప్రాంత ఏరియా ఆస్పత్రికి తరలించారన్నారు. ఇవన్నీ కాల్ రికార్డు, వీడియో రికార్డు రూపంలో నమోదై వున్నాయన్నారు. అయినప్పటికీ అసత్య ప్రచారాన్ని వైసిపి నాయకత్వం కొనసాగిస్తుండటం మంచిదికాదన్నారు. వైసిపి హయాంలో ఏర్పాటు చేసిన అంబులెన్స్‌ల్లో 190 వాహనాలు పనిచేయని స్థితిలో వుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి చొరవతో ప్రభుత్వం కొత్త వాహనాల్ని కొనుగోలు చేసిందని వివరించారు.

వైసిపి సర్కారు హయాంలో కంటే కూటమి ప్రభుత్వ హయాంలోనే 108 అంబులెన్స్ ల పనితీరు గణనీయంగా మెరుగుపడిందని మంత్రి గణాంకాలతో సహా వివరించారు. అనేక ఒత్తిడుల మధ్య విధులు నిర్వహించే 108 ఉద్యోగుల నైతిక స్థైర్యాన్ని అసత్య ప్రచారంతో దెబ్బతీయవద్దని, ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించవద్దని మంత్రి సత్యకుమార్ సూచించారు.

## రెవెన్యూ అకాడమీ, వీఆర్వోలకు డీడీఓ హోదా కోసం బొప్పరాజు విజ్ఞప్తి



విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్): ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రెవెన్యూ ఉద్యోగులకు కొత్త చట్టాలపై అవగాహన, శిక్షణ అందించడం అవసరమని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ పేర్కొంది. రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు నేతృత్వంలో అసోసియేషన్ ప్రతినిధులు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌ను రాష్ట్ర సచివాలయంలో కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

**రెవెన్యూ అకాడమీ అవసరం**

రెవెన్యూ శాఖలో కొత్తగా చేరే ఉద్యోగులకు 42 రోజుల శిక్షణ తప్పనిసరి చేయాలని, అలాగే విఆర్ఓ నుండి డిప్యూటీ కలెక్టర్ స్థాయి వరకు ఉన్న ఉద్యోగులకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి 15 రోజుల పాటు శిక్షణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనికోసం రాజధానిలో ప్రత్యేకంగా ఏపీ రెవెన్యూ అకాడమీ ఏర్పాటు చేయాలని కోరారు.

**సిబ్బంది కొరత భర్తీ చేయాలి**

1985లో మండల వ్యవస్థ ఏర్పాటయినప్పటి నుంచి రెవెన్యూ కార్యాలయాల్లో సిబ్బంది సంఖ్య పెంచలేదని, పనిభారం పెరుగుతున్న నేపథ్యంలో తహసీల్దార్ నుండి చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాల వరకు సిబ్బంది పునర్నిర్మాణం (రిస్ట్రక్చరింగ్) చేపట్టాలని సూచించారు. 2022లో జిల్లాల పునర్విభజన అనంతరం కొత్తగా రెవెన్యూ డివిజన్, తహసీల్దార్ కార్యాలయాలు ఏర్పడినప్పటికీ, తగినంత సిబ్బంది అందుబాటులో లేరని, అందువల్ల కొత్త నియామకాలు చేపట్టాలని కోరారు.

కార్యాలయాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

2017-18లో 132 తహసీల్దార్, 8 ఆర్.డి.ఓ కార్యాలయాల నిర్మాణానికి ఆమోదం తెలపగా, కొన్ని ఇప్పటికీ పూర్తికాలేదని అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన కార్యాలయాలను తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, ఇంకా నిర్మాణంలో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

**గ్రామ రెవెన్యూ అధికారులకు డీడీఓ హోదా కల్పించాలి**

గ్రేడ్-2 గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లకు ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లే డీడీఓ హోదాలో ఉండటంతో వారి విధుల్లో స్పష్టత లేదని, తహసీల్దార్‌కు ఈ అధికారాన్ని బదిలీ చేయాలని కోరారు.

వినతి పత్రంలోని అంశాలపై మంత్రి అనగాని సత్య ప్రసాద్ సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారుల నుంచి నివేదికలు తెప్పించి, అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మహిళా రక్షణ కోసం 'సురక్ష' యాప్ : హోంమంత్రి అనిత



అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : మహిళల రక్షణ కోసం ప్రత్యేక యాప్ రూపకల్పన చేయాలని పోలీసు ఉన్నతాధికారులను హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. ఈ యాప్ ను మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సచివాలయంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. బడ్జెట్ ప్రాధాన్యతలకు సంబంధించిన అంశాలపైన చర్చించారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల రక్షణ, తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులతో మాట్లాడారు. హెల్ప్ డెస్కుల ఏర్పాటుపై దిశానిర్దేశం చేశారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలకు దగ్గరై.. నేరాలు తగ్గించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా నేరాలు జరిగే ఆస్కారమున్న ప్రతి ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు, నిఘా పెంపు వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదే సమయంలో టెక్నాలజీని ఉపయోగించుకొని డ్రోన్ల వినియోగం కూడా పెంచాలన్నారు. సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో మహిళలను దూషిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దానిపై యువతో అవగాహన పెంచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళల రక్షణ కోసం పోలీస్ కాల్ సెంటర్ ఏర్పాటు చేసి 24 గంటలు డీఎస్పీ స్థాయి అధికారులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వీటితోపాటు మార్చి 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొనా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 1 నుంచి 7వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం జార్ఖండ్లోని రాంచీలో జరిగిన 68వ ఆలిండియా పోలీసు డ్యూటీ మీట్లో అత్యున్నత ప్రతిభ కనపరిచిన పోలీసులకు హోంమంత్రి అనిత అభినందనలు తెలిపారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పోలీసుల నిబద్ధత, పనితీరును ఆమె కొనియాడారు.

## టీటీడీకి అశోక్ లేలాండ్ మినీ ట్రక్కు విరాళం

తిరుమల (జర్నలిస్ట్ ఫైల్): తిరుమల శ్రీవారికి ఒక మినీ ట్రక్కు విరాళంగా అందింది. అశోక్ లేలాండ్ కంపెనీ బిజినెస్ హెడ్ విప్లవ్ షా రూ. 6.60 లక్షల విలువైన అశోక్ లేలాండ్ కంపెనీకి చెందిన సాథీ మినీ ట్రక్కును అందజేశారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట వాహన తాళాలను ఆలయ ఏఈవో మోహన్ రాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డీఐ సుబ్రహ్మణ్యం, అశోక్ లేలాండ్ సేల్స్ హెడ్ శ్రీకాంత్ రాజ పాల్గొన్నారు.

## 2 లక్షల మంది పెన్షన్లు తొలగింపు..




అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్టీఆర్ భరోసా పథకంలో భాగంగా పింఛన్ల మొత్తాన్ని పెంచిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుంది. ఇందులో భాగంగా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవి బాధితులు, కళాకారులకు నెలకు రూ. 4000, దివ్యాంగులకు రూ. 6,000, కిడ్నీ, తలసీమియా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ. 10 వేలు, పూర్తి స్థాయి వైకల్యం ఉన్న వారికి నెలకు రూ, 15,000లకు పెంచి పంపిణీ చేస్తోంది. ఇదిలా ఉంటే.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దివ్యాంగులు, ఇతర కేటగిరీల్లో భారీగా అనర్హులకు పింఛన్లు మంజూరు చేశారనే ఫిర్యాదులు వచ్చాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం కొంతమంది పింఛన్ దారులను తొలగించిందనే ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ఆ ప్రచారం పై తాజాగా ప్రభుత్వం స్పందించింది. రాష్ట్ర ప్రభుత్వం మరో 2 లక్షల మందికి పెన్షన్లు కట్ చేయనుందని జరుగుతున్న ప్రచారాన్ని ఏపీ ఫ్యాక్ట్ చెక్ విభాగం ఖండించింది. ఈ నేపథ్యంలో "పెన్షన్లు తీసేస్తున్నారంటూ వివిధ సోషల్ మీడియా, మీడియా, పలు వెబ్‌సైట్లలో రకరకాల తప్పుడు కథనాలు వెలువడుతున్నాయి. పెన్షన్లు ఎక్కడా తగ్గించడం లేదు. పెన్షనర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇలాంటి వార్తలను ప్రజలు నమ్మొద్దు" అని స్పష్టం చేసింది. కాగా, ప్రజెంట్ రాష్ట్రంలో 63,59,907మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారు.

## కోడికత్తి కేసు విచారణ.. మరోసారి వాయిదా



విశాఖపట్నం (జర్నలిస్ట్ ఫైల్) : మాజీ ముఖ్యమంత్రి వైఎస్జగన్ మోహన్ రెడ్డిపై ఎయిర్ పోర్టులో కోడి కత్తితో దాడి జరిగిన కేసు ఇవాళ ఎన్ఐఏ కోర్టులో విచారణకు వచ్చింది. నిందితుడు జనపల్లి శ్రీనివాసరావు కోర్టుకు హాజరయ్యారు. బాధితుడు జగన్ మోహన్ రెడ్డి కోర్టుకు హాజరు కాకపోవడంతో కేసు మార్చి 21 వ తేదీకి వాయిదా వేస్తూ జడ్జి నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా కోర్టు బయట విదసం నేతలు వెంకట్రావు, ఓంకార్, ఆర్పీఐ రాష్ట్ర కార్యదర్శి పిట్టా వర ప్రసాద్ మీడియాతో మాట్లాడారు. ఆరేళ్లుగా పెండింగ్లో ఉన్న కోడి కత్తి కేసులో ఇంకా రాజకీయ లబ్ధి కోసం జగన్ ఆరాటపడటం దారుణమన్నారు. నిన్న విశాఖలోనే ఉన్న జగన్ కోర్టుకు రాకపోవడం అంటే ఆయనకు చట్టాలు, కోర్టులు అంటే కనీస గౌరవం లేదని ఆరోపించారు. జగన్ వచ్చే నెల కోర్టు వాయిదాకు రాకపోతే తాడేపల్లి ప్యాలెస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కేసును వచ్చే ఎన్నికల వరకూ సాగదీయడానికి బాధితుడే హైకోర్టు, సుప్రీం కోర్టుకు వెళ్ళడం విచిత్రంగా ఉందని విమర్శించారు.

## రాష్ట్రంలోని చేనేత కార్మికుల వస్త్రాలకు విస్తృత మార్కెట్ : మంత్రి సవిత



అమరావతి (జర్నలిస్ట్ ఫైల్): రాష్ట్రంలోని చేనేత కార్మికుల వస్త్రాలకు విస్తృత మార్కెట్కల్పించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. చేనేత వస్త్రాలకు మార్కెట్ విస్తరణలో భాగంగా తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్ తో ఏపీకి చెందిన ఆప్కో ఒప్పందం చేసుకుంది. విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్ లో తమిళనాడు ప్రభుత్వం నిర్వహించిన బయ్యర్, సెల్లార్ మీట్ ను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా తమిళనాడు ప్రభుత్వం కో ఆప్టెక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆ రాష్ట్ర మంత్రి ఆర్.గాంధీతో కలిసి పరిశీలించారు. చీరలు, ఇతర చేనేత వస్త్రాలను నాణ్యతను, ధరలను మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. ఏపీ, తమిళనాడుకు చెందిన చేనేత, జౌళిశాఖ మంత్రులు సవిత, గాంధీ సమక్షంలో ఆప్కో ఎండీ పావనమూర్తి, కో ఆప్టెక్స్ ఎండీ దీపక్ జాకబ్ ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఇరు రాష్ట్రాలకు చేనేత సంస్థలు రూ. 9.20 కోట్ల మేర ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ ఒప్పందంతో తమిళనాడుకు చెందిన చేనేత వస్త్రాలను ఆప్కో సహా ఇతర వ్యాపార సంస్థల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్ లతో పాటు తమిళనాడు వ్యాప్తంగా ఉన్న పలు వస్త్ర దుకాణాల్లో విక్రయించనున్నారు. కో ఆప్టెక్స్, ఆప్కో మధ్య రూ. 20 లక్షలు, ట్రిచీ, మదుర్కై, తిరుచెన్ గోడ్ సర్కిల్, అరబిందో టెక్స్ టైల్స్ మధ్య రూ. 1.25 కోట్లు, సాలెమ్ సర్కిల్, శ్రీ సుదర్శన్ సిల్క్ మధ్య రూ. కోటి, ఈరోడ్ సర్కిల్, బళభద్ర నర్సింహామూర్తి సంస్థ మధ్య రూ. 50 లక్షల మేర ఒప్పందం కుదిరాయి. వాటితో మరిన్ని ఏపీ, తమిళనాడుకు చెందిన సంస్థల మధ్య ఒప్పందాలు కుదిరాయి. త్వరలో మిగిలిన రాష్ట్రాలకు చెందిన చేనేత సంస్థలతోనూ ఒప్పందం చేసుకోడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆప్కో, కో ఆప్టెక్స్ ఒప్పందంతో ఏపీకి చెందిన చేనేత కార్మికులకు ఎంతో లబ్ధి కలుగనుంది. నేతన్నల దగ్గర తయారవుతున్న ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం లభిస్తోంది. కో ఆప్టెక్స్ కు చెందిన చేనేత వస్త్రాలు డబుల్ క్లాత్ బెడ్‌షీట్‌లు (కింగ్ సైజు), టర్కీ టవల్స్ (బ్లీచ్డ్ మరియు డైడ్), డోర్‌మ్యాట్‌లు, ఆరని సిల్క్ చీరలు, పళని టై, డై చీరలను ఆప్కో షో రూమ్ ల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన మంగళగిరి కాటన్, జరీ చీరలు, రాజమండ్రి కాటన్ చీరలు, బందర్ కాటన్ చీరలు, వెంకటగిరి కాటన్ చీరలు, మాధవరం కాటన్ చీరలు, సిల్క్ చీరతో పాటు ఇతర చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్ ల్లో విక్రయిస్తారు. ఏపీతో పాటు తమిళనాడు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న కో ఆప్టెక్స్ షో రూమ్ లో రాష్ట్రానికి చేనేత వస్త్రాలను విక్రయించుకునే సౌలభ్యం కలుగుతుంది. దీనివల్ల ఉత్పత్తవుతున్న సరకును ఎప్పటికప్పుడు అమ్మకం కావడం వల్ల నేతన్నలకు ఆర్థికంగా ఎంతో లబ్ధి కలుగుతుంది. చేనేతలకు 365 రోజుల పాటు పని కల్పించాలన్న లక్ష్యంగా కూడా నెరవేరబోతోంది.

కార్యక్రమంలో తమిళనాడుకు చెందిన చేనేత, జౌళి శాఖ కార్యదర్శి వి. అమృతవల్లి, డైరెక్టర్ మేఘాశ్వేరి రవికుమార్, ఏపీ చేనేత, జౌళిశాఖ కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు, చేనేత సొసైటీలు, పలు వాణిజ్య సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467